క్లుప్తంగా

డిప్యూటీ సీఎంను కలిసిన టీఎన్జీవోస్ నేతలు

ఖమ్మంసహకారనగర్: టీఎన్జీవోస్ నూతన కమిటీ సభ్యులు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భట్టి నూతన కమిటీని అభినందించి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ మాదిరి కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు 1వ తేదీన వేతనాలు ఇస్తూ అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదన శ్రీనివాసరావు, నాయకులు తాళ్ళూరి శ్రీకాంత్, వెంకన్న, దుర్గాప్రసాద్, జైపాల్, బాలకృష్ణ పాల్గొన్నారు.

కృషి భవన్‌కు పూర్వ వైభవం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని వీడీవోస్ కాలనీలో నిరుపయోగంగా ఉన్న వ్యవసాయాధికారుల సంక్షేమ భవనం(కృషి భవన్)కు పూర్వ వైభవం సంతరించుకుంది. కొంతకాలంగా నిర్వహణకు దూరమైన ఈ భవనాన్ని వ్యవసాయ శాఖ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అభిన్యుడు, కొంగర వెంకటేశ్వరరావులు గతంలో మాదిరిగా కార్యకలాపాలు జరిగేలా ఆదివారం చర్యలు చేపట్టారు. ఈమేరకు పదవీ విరమణ పొందిన వ్యవసాయాధికారులను గణతంత్ర వేడుకలను ఆహ్వానించి ఆదివారం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. సంఘం కోశాధికారి నారాయణరావు, రిటైర్డ్ అధికారులు కోటేశ్వరరావు, రామ్మోహన్‌రావు, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల జరిగిన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ఎన్నికలో నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాసరావులు ఆదివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఖమ్మంవన్‌టౌన్: మాదిగ జేఏసీ యువగర్జన కరపత్రాలను ఆదివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగ జేఏసీకి తమ మద్దతు ఉంటుందన్నారు. మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి, మట్టే గురుమూర్తి, మోటం సైదులు, గురుస్వామి, లంకా వెంకటేశ్వర్లు, రాయల రాంబాబు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత వైఎంసీఏ ఖమ్మం



విజేతలకు బహుమతులు అందిస్తున్న కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం స్పోర్ట్స్: యంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్(వైఎంసీఏ) ఆధ్వర్యాన నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ఖమ్మం వైఎంసీఏ జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఏసీపీ సాంబరాజు, హార్వెస్ట్ విద్యా సంస్థల అధినేత పి.రవిమారుత్, ఎన్నారై గ్యారె కార్తీక్, ఖమ్మం వైఎంసీఏ అధ్యక్షుడు బిజీ క్లెమెంట్‌లు విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ రూ.12 వేలు, తృతీయ రూ.7వేలు, నాలుగోస్థానానికి రూ.5వేలు నగదు అందజేశారు. నిర్వాహకులు వైఎంసీఏ ప్రధాన కార్యదర్శి జెట్టి సుధాకర్, ఉపాధ్యక్షులు జీపీవీ శేఖర్ బాబు, పీఏజే శేఖర్‌రాజ్, జేపీ సత్యానందం, సంయుక్త, శిల్పజాన్సన్, చిలక రాజశేఖర్, జోసఫ్ రామారావు, కోనపర్తి సంజీవరావు, కాంతారావు, మాధవరావు,నాగరాజు, సుధాకర్, నాగయ్య, బాలకృష్ణ, శ్రీనులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: సంక్షేమ పథకాల అమలను అర్హులందరికీ అందించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం ఖానాపురంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. లబ్ధిదారులందరికీ పథకాలు అందించాలని కోరుతూ ఈనెల 29వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో మాస్‌లైన్ ఆధ్వర్యాన ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా, డివిజన్ నాయకులు సీహెచ్.శిరోమణి, శ్రీనివాస్, భరత్, వెంకటేశ్వర్లు, ధరణికృష్ణ, కొమరయ్య, నాగయ్య, లక్ష్మీనారాయణ, వెంకన్న, రమేష్, వన్‌టౌన్ కార్యదర్శి లెనిన్ పాల్గొన్నారు.

మందకృష్ణకు పద్మశ్రీ ఇవ్వడంపై హర్షం

కామేపల్లి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వడంపై ఆదివారం మండలంలోని జాస్తిపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.

జనగణ వేడుకలు

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలు, కూడళ్లల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి జనగణమన గీతాన్ని ఆలపించారు. అంబేద్కర్, గాంధీజీ, నెహ్రూ తదితర జాతీయ నాయకులకు నివాళులర్పించి వారి త్యాగనిరతిని కొనియాడారు. అనంతరం పలు క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను, కార్మికులకు సన్మానించారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం మామిళ్లగూడెం: 37వ డివిజన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడిని సత్కరిస్తున్న బీజేపీ నాయకులు



కేఎంసీలో జెండాకు వందనం చేస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ నీరజ, కార్పొరేటర్లు, అధికారులు



ఖమ్మంవన్‌టౌన్: మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో..



ఖమ్మంవన్‌టౌన్: మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో..



ఖమ్మం 46వ డివిజన్‌లో.. కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్నకృష్ణ, డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్



ఖమ్మంవైద్యవిభాగం: ప్రభుత్వ ఆస్పత్రిలో జెండా ఎగురవేస్తున్న సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్



కూసుమంచి: మంత్రి క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మార్కెట్ చైర్మన్ సీతారాములు



ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో..



ఖమ్మం స్పోర్ట్స్: లకారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన అందించిన బహుమతులతో మహిళలు



తిరుమలాయపాలెం: తహసీల్‌లో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రామకృష్ణ



నేలకొండపల్లి: చెరువుమాధారంలో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



ఖమ్మం కొత్త బస్టాండ్ ఎదుట ఐఎన్‌టీయూసీ అడ్డా 2 ఆధ్వర్యాన జెండావిష్కరణ



ఖమ్మంఅర్బన్: ఎంపీడీఓ కార్యాలయంలో..



రఘునాథపాలెం : కామంచికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో..

రిపబ్లిక్ డే సందర్భంగా పలువురి సాయం

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు అందిస్తున్న నాగేశ్వరరావు

ఖమ్మం మామిళ్లగూడెం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన ఆదివారం సంఘ జిల్లా కార్యాలయంలో 30 మంది మున్సిపల్ కార్మికులకు దుప్పట్లను రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు చేతులమీదుగా అందించారు. సంస్థ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో రాయలతో పాటు డాక్టర్ వెలిగేటి విజయలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. అనంతరం సీనియర్లకు క్యారమ్స్, చెస్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంరెడ్డి, భాస్కర్‌రావు, రెడ్‌క్రాస్ స్టేట్ కమిటీ మెంబర్ సాధినేని జనార్ధన్‌రావు, జి.సూర్యప్రకాశరావు, నర్సయ్య, శ్రీహరి, కోశాధికారి ఎ.గోవర్ధన్‌రావు, కొత్త సత్యనారాయణరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, అనాసి రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, రాఘవయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

వేయింగ్ మిషన్లు..



వేయింగ్ మిషన్లు అందజేస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లా కృష్ణ ఆధ్వర్యాన 59వ డివిజన్‌లో ఆదివారం అంగన్‌వాడీ కేంద్రాలకు వేయింగ్ మిషన్లు ఉచితంగా అందించారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి సూచనల మేరకు డివిజన్‌లోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు మిషన్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రల టీచర్లు, ఆయాలు, టీం సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ కాల్ సెంటర్ ప్రారంభం

ఖమ్మం వైద్యవిభాగం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ రక్ష చారిటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన వీట్రీట్ ఉచిత మెడికల్ కాల్‌సెంటర్‌ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యం గొంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. హైదరాబాద్, విజయవాడ, ఖమ్మం, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన వైద్య నిపుణులతో సలహాలు ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి నారాయణరావు, వెలిగేటి చంద్రమోహన్, పారుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.80 వేల ఫర్నిచర్



బెంచీలు అందిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గుట్టలబజార్‌లో ఉన్న రామకృష్ణ విద్యాలయానికి రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా రూ.80 వేల విలువైన బెంచీలను అందిజేసింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి.శ్రీనివాసరావు, జి.శ్రీరామ్, గోవిందరావు, డాక్టర్ రాఘవరెడ్డి, డాక్టర్ జీవ, డీసీపీ రావు, మల్లికార్జునరావు, విశ్వేశ్వరరావు, వేములపల్లి వెంకటేశ్వరరావు, గోవర్ధన్, వెంకయ్య, కృష్ణమూర్తి, పెనుగొండ శ్రీనివాసరావు, సుబ్బారావు, పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగంపై ప్రధాని మోదీ వివక్ష..



మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: రైతాంగంపై ప్రధాని మోదీ సర్కార్ కక్షపూరిత వైఖరి అవలంబిస్తుందని, మిగిలిన రంగాలతో పోల్చినప్పుడు వివక్షతను ప్రదర్శిస్తుందని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు బాగం హేమంతరావు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం రిపబ్లిక్ డేను పురస్కరించుకుని స్థానిక పెవిలియన్ మైదానం నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనేక దశాబ్దాలుగా పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరినా ఏ ఒక్క సిఫారసు అమలు చేయడం లేదని, పెట్టుబడి ఆధారంగా మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం వైఖరి వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేలా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, రాష్ట్ర సమితి సభ్యుడు సిద్దినేని కర్ణకుమార్‌లతో పాటు నాయకులు వెంకటరెడ్డి, పోటు కళావతి, పుచ్చకాయల సుధాకర్, రామ్మూర్తి, రామిరెడ్డి, మలీదు నాగేశ్వరరావు, ప్రకాష్, గాదె లక్ష్మీనారాయణ, తాటి నిర్మల, ఏలూరి భాస్కర్‌రావు, రామకృష్ణ, మల్లికార్జున్, సాంబశివరెడ్డి, శ్రావణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక..

ఖమ్మంవన్‌టౌన్/కామేపల్లి: నగరంలోని 28వ డివిజన్‌కు చెందిన 40 కుటుంబాలు కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ–వెంకన్నల ఆధ్వర్యాన బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావీద్, పోట్ల నాగేశ్వరరావు, దొబ్బల సౌజన్య, వీరభద్రం, మొక్కా శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కామేపల్లి మండలం పొన్నేకల్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొయ్యడ తిరుమలితో పాటు మరో 15 కుటుంబాలు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి ఆధ్వర్యాన కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చల్లా గోపి, దండుగల శ్రీను, కర్ణ, కొమ్మిరి లక్ష్మణ్, కూరాకుల కోటబాబు, చంద్రశేఖర్, కిన్నెర ఉప్పలి, శ్రీను, కృష్ణ, భవాని, మణెమ్మ, బొగ్గారపు రేణుక, పందుల కళ, కొర్లపాటి మల్లయ్య తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల వినతులు



అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రంతో జర్నలిస్టు సంఘాలు, సొసైటీ బాధ్యులు

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులకు సంబంధించి ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేశారు. ఈనేపథ్యాన ఆదివారం అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం సమర్పించాక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, స్తంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు కనకం సైదులు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా గత ప్రభుత్వం కేబినెట్‌లో తీర్మానం చేసిన నేపథ్యాన ఇకనైనా మంజూరు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయా సంఘాల బాధ్యులు వనం వెంకటేశ్వర్లు, చిర్రా రవి, మాటేటి వేణుగోపాల్, నలజాల వెంకటరావు, మైసా పాపారావు, బొల్లం శ్రీనివాస్, వెన్నబోయిన సాంబశివరావు, ప్రశాంత్‌రెడ్డి, శెట్టి రజనీకాంత్, గుద్దేటి రమేష్, శ్రీనివాస్, మోహినుద్దీన్, మహేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఉదయం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యాన నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో యూనియన్ నగర అధ్యక్షుడు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మైసా పాపారావు, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్‌బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

అలరించిన 'గానమాధురి'

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి ఎస్‌కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన గాన మాధురి కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. ఈ సందర్భంగా తొలిసారిగా హిందీ, తెలుగు సినీ మధుర గీతాలను అంజాద్ పాషాతో పాటు జనార్దన్ రావు, జాఫర్, ప్రకాష్, మాలతీనాయుడు, కీర్తన, ఝాన్సీలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, విజ్ఞాన్ స్కూల్ అధినేత జాబిశెట్టి పాపారావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్‌లు పాల్గొన్నారు.

జాతరలో మౌలిక వసతులు కల్పించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: దేశంలోనే రెండో అతి పెద్ద జాతరగా పేరొందిన 'లింగమంతుల స్వామి'జాతర సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లిలో ఫిబ్రవరి 16 నుంచి జరుగుతున్న నేపథ్యాన రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చింతల ఉపేందర్‌యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఖమ్మంలోని జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర 16 నుంచి 20వ తేదీ వరకు జరుగుతుందని,ఇతర రాష్ట్రాల నుంచి కూడాలక్షలాదిమంది జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున సదుపాయాల కల్పనకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం పాలేరు ఇన్‌చార్జ్ బుడంచర్ల రామయ్య, న్యాయవాది, సంఘం గౌరవ అధ్యక్షుడు కట్టెబోయిన మల్లేష్, బీసీ సంఘం నాయకులు పెరుగు వెంకటరమణ, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తే పతనం తప్పదు



సభలో మాట్లాడుతున్న గోవిందరావు

రఘునాథపాలెం: రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తే కేంద్ర, రాష్ట్ర పాలకులకు పతనం తప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని పంగిడి గ్రామ శాఖ మహాసభలో వారు మాట్లాడారు. ప్రభుత్వాలు సమగ్రమైన వ్యవసాయ ప్రణాళికలు చేయకుండా ప్రచార పథకాలతోని పరిపాలకులు తమ ప్రయోజనాలు కోసమే పనిచేస్తున్నారన్నారు. పంగిడి గ్రామంలోని రైతులపై వ్యవసాయాధికారులు లేనిపోని కేసులు పెడుతూ 50 మంది పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. రుణమాఫీ చట్టం ఏర్పాటు చేసి రైతులకు రుణ విముక్తి కల్పించాలన్నారు. ఈ మహాసభలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల కార్యదర్శి బాగం ప్రసాద్, మండల అధ్యక్షుడు బానోత్ రవి, సీపీఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి జి.లచ్చిరాం, మాజీ ఉప సర్పంచ్ అజ్మీర లక్ష్మణ్, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు. మహాసభ ముందుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జెండాను జామల నాయక్ ఆవిష్కరించారు. రైతు సంఘం నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..



ఖమ్మంరూరల్: మంజూరు పత్రాలు అందిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ, ఇతర అధికారులు

● ఖమ్మంరూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందొద్దని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. ఆదివారం మండలంలోని ఆరెంపులలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, ఎప్పటికప్పుడు సర్వే చేసి కొత్త వారికి పథకాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వచ్చిన పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన పథకాలకు సంబంధించిన పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జ్యోతి, ఎంపీడీఓ కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్ఐలు క్రాంతి, ప్రసాద్, ఏఓ ఉమానగేష్, ఏపీఓ శ్రీదేవి, తుంబూరు దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● తిరుమలాయపాలెం: పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని ఏలువారిగూడెంలో నాలుగు పథకాలను మండల ప్రత్యేకాధికారి, ఏడీఏ ధనసిరి పుల్లయ్య ఆదివారం ప్రారంభించి లబ్ధిదారులకు పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, ఏఓ సీతారాంరెడ్డి, ఎంపీఓ సూర్యనారాయణ, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, నాయకులు చావా శివరామకృష్ణ, అశోక్, మంగీలాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి డైరెక్టర్లు నంద్యాల శ్యాంసుందర్‌రెడ్డి, జడల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

● కూసుమంచి: పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని ధర్మాతండా గ్రామంలో లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఏఓ వాణి, ఏపీఓ అప్పారావులతో కలిసి మండల ప్రత్యేకాధికారి, పౌరసరఫరాలశాఖ మేనేజర్ గంటా శ్రీలత మంజూరు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ పాల్గొని మాట్లాడగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

● నేలకొండపల్లి: మండలంలోని కొంగర గ్రామంలో నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములుతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ మంజూరు పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, వెనిగె జానకిరామయ్య, నాయకులు కొడాలి గోవిందరావు, బాలాజీ, భద్రయ్య, బొడ్డు బొందయ్య, నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● కామేపల్లి: మండలంలోని పొన్నేకల్ గ్రామంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అర్హత పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, కొండాయిగూడెం పీఏసీఎస్ ధనియాకుల హన్మంతరావు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఎస్సై సాయికుమార్, ఏఓ తారాదేవి, ఏపీఓ శ్రీరాణి,ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలాల వారీగా మంజూరు వివరాలు..

మండలం	రైతు భరోసా	ఆత్మీయ భరోసా	రేషన్ కార్డులు	ఇందిరమ్మ ఇళ్లు
ఖమ్మంరూరల్	597	120	112	120
తిరుమలాయపాలెం	208	22	18	13
కూసుమంచి	275	53	26	26
నేలకొండపల్లి	216	18	26	28
కామేపల్లి	1100	93	105	90